## వైజ్ఞానిక కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

**ఆకాశం నుంచి** అప్పుడే రాలుతున్న స్వచ్ఛమైన నీటి బిందువులోకి తళతళలాడే లేత సూర్యకిరణం బలంగా దూసుకుపోతే అప్పుడు ఏర్పడుతుంది. . .సప్తవర్ణ సమన్విత సౌందర్య మేఖల ఇంద్రధనుస్సు.

బాల్కనీ రెయిలింగ్ నానుకుని ఆకాశం వంక తలెత్తి చూశాడు సృజన్. నీలాలు మెరుస్తున్న నింగి మధ్యగా తూరుపుదిక్కున అప్పుడే వెలిసింది వరద గుడి.

"ఈ మేఘాల మధ్య నా విల్లును సంధిస్తున్నాను. నాకూ భూవికీగల ఒకానొక ఒడంబడికకు ఇది గొప్ప చిహ్నం..." బైబిల్ ఆది కాండంలోని మాట లివి.

ఏమిటి . . . మనిషికీ. . .దేవునికీగల ఆ ఒడంబడిక ఈ యుగారంభంలోని మహా జల ప్రళయానంతరం జీవ జాతి సమస్తం సర్వ నాశనమైన క్షణంలో. . .దేవుడికి ఈ ప్రపంచం మీద చాలా జాలి వేసిందట.

"ఇక ఎప్పుడూ ఒక్కసారిగా జలప్రళయం కలుగనివ్వను. ప్రపంచంలోని మానవాళి నంతా ఒక్కపెట్టున ఏనాడూ నాశనం చెయ్యను. ఈ నా వాగ్దానానికి గుర్తుగా ఈ ఇంద్రధనుస్సును సృష్టిస్తున్నాను..." ఇది దేవుని మాట.

రోలెండ్ హంట్ నీలి రంగు గురించి అన్న మాట లివి.

"ఓ ప్రశాంత ఇంద్రనీల కాంతి కిరణమా! దుఃఖోపశమనం చేసి నా మనసును నెమ్మదిపరచు"

సృజన్ పెదవుల మీద చటుక్కున మెరిసింది చిరునవ్వు.


"నీలి కిరణం ఈ ప్రపంచాన్ని విషపూరిత వాతావరణం నుండి రక్షించే ఒక గొప్ప యాంటి సెప్టిక్ సాధనం..." ఈ మాట డాక్టర్ ఎడ్విన్ బాబిట్ పరిశోధనా ఫలితం.

నీలి కాంతి అతి శీతలమైనది. ఈ కిరణం విద్యుత్పూరితం. దీనికి నిద్ర కలుగజేసే గుణముంది.

అనంత నీలాకాశంలో. స్వచ్ఛమైన ఆ నీలి నింగిలోకి చూస్తుంటే. . . ఏవో మధురమైన జ్ఞాపకాలు మనసును పిలలను మంచులా స్పర్శించినట్టు. . .గత స్మృతుల నీలి జలతారు పరదాలు చిరుగాలికి కదలి కదలి ఊగినట్టు. . .అదో అందమైన ఊహ. . .అపూర్వమైన భావన. . .

నీలి రంగు స్వర్గానికి గుర్తు. ఉదయకాలపు నీరెండలో నిలబడి ● హెవెన్లీ బ్ల్యూని తాగెయ్యాలన్నంత ఉద్వేగం. . .ఉత్సాహం. . .

సృజన్ దృష్టి ఉన్నట్టుండి పక్క బెడ్ మీద పడింది. "ఒన్ మై యాంజిల్!" అప్రయత్నంగా అనుకున్నాడు.




వరదనంతటినీ ఆ ఏడు రంగుల గుడిలో బంధించాడు కాబోలు. ఇది నిజమా లేక కట్టుకథా?

వాటెవర్ మే బీ. . .ఇప్పటి సైన్సు. . .ఫిలాసఫీ ఈ లెజెండ్‌ను సమర్థిస్తున్నాయి. ఎందుకంటే... ఈ ఇంద్రధనుస్సులో మెరిసే ఏడు రంగులో ఏడు దివ్య ఔషధాలై ఈ అనారోగ్య ప్రపంచాన్ని ఆదుకుంటున్నాయని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. సో. . .ఇది ఖచ్చితంగా భగవంతుడు ఈ ప్రపంచానికి ఒసగిన గొప్ప కానుక.

సృజన్ లేచి వెళ్ళి ఏదో నోట్సు తెచ్చుకున్నాడు. తెల్లగా, దృఢంగా మెరుస్తున్న అతని వేలి వేళ్ళు నోటుసు పేజీలు తిరగేస్తున్నాయి. ఒక పేజీ దగ్గర అతని చూపులు చటుక్కున ఆగిపోయాయి.

"ఓ. . .ట్రాంక్విల్ రే ఆఫ్ సఫైర్ బ్లూ. . . కామ్ దౌ మై మైండ్ ఖ్ సొలాస్ మ్యూ."

గ్లాస్ కాంపౌండ్స్‌లో నుంచి ఈ నీలి కిరణాల్ని పేషెంట్ మీదకు ఎక్స్‌పోజ్ చేసి చాలా వ్యాధుల్ని నిరోధిస్తున్నారట. ఈ బ్లూలైట్ ఊపిరితిత్తుల్లోని రక్తస్రావాన్ని అరికడుతుంది. జ్వరాల్ని, సోర్ త్రోట్ మొదలైన కాంప్లికేషన్స్‌ని తగ్గిస్తుంది.

బ్రెయిన్‌లోని లారింజియల్ చక్రం లేదా త్రోట్ సెంటర్ మీద నీలిరంగు అథారిటీ కలిగి ఉంటుంది. ఈ త్రోట్ సెంటర్ బ్రెయిన్‌లోకెల్లా గొప్ప క్రియేటివ్ సెంటర్. బాధలతో ఉద్రేకాలతో చికాకు పడిపోయి నెర్వస్ ఫీలయ్యేవారికి ఈ బ్లూరేస్‌ని అప్లై చేస్తే గొప్ప రిలాక్స్ కలుగుతుంది. మనసు ప్రశాంతపడుతుంది.

సృజన్ నోట్స్ మూసి తలెత్తి ఆకాశం వంక చూశాడు. హరివిల్లు అప్పుడే కరిగిపోతూంది.

ఇంద్రధనుస్సు పూర్తిగా కరిగిపోయింది. పట్టి నీలమే మిగిలింది. సౌధోపరిభాగంలో నిలబడి చెక్కుట చేయి చేర్చి. . .నింగి అవలి తీరాల్లోకి తదేకంగా చూస్తూంది ఒక పాల రాతి ప్రతిమ.

పెదవి వంట నొక్కుతూ సభ్యత మరచి ఆమెనే చూస్తున్నాడు సృజన్. అతని చూపులు నిరీక్షాపులై. . .ఆమె తనువును. . .అణువణువును శోధిస్తున్నాయి.

పాల కెరటం అంచుల్లో మెరిసే తెల్లని నురుగులా ఉందామె. పుచ్చపూవులై విచ్చుకున్న స్వచ్ఛమైన ఆ కళ్ళలో ఏదో బాధ. మరేదో బరువు. . . .ఇదీ అని చెప్పలేని నిరుత్సాహం. . . స్తబ్ధత.

ఆ అమ్మాయివాళ్ళు ఆ ఇంట్లోకి కొత్తగా షిఫ్ట్ అయ్యారు. సృజన్ మేడకీ, ఆ మేడకీ

ఒక మూరెం ఎడం ఉంటుందేమో! ఆ టెర్రస్ మీద నుంచి ఈ టెర్రస్ మీదకు ఈజీగా జంప్ చేయవచ్చు. ఒక వారం నుంచీ ఏదో ఒక సమయంలో ఆమెను చూస్తూనే ఉన్నాడు. ఎప్పుడూ అదే గెటప్‌లో...దైన్యంగా... బేలగా...జాలిగా...

"ఓహ్! ఆమె బాధేమిటో తెలిస్తే బాగుండును."

లిల్లీపువ్వుల్లా తెల్లగా మెరుస్తూన్న ఆమె చేతి వేళ్ళనే గమనిస్తున్న సృజన్ చూపుల్లోకి విద్యుత్కత్తిగా దూసుకుపోయింది ఒక ఎర్రని కాంతి పుంజం. పరిశీలనగా చూశాడు. ఆమె వేలికున్న ఎర్రరాయి ఉంగరం ధగధగమంటోంది.

ఆ రాయి చాలా ఖరీదైనదిలా ఉంది. 'ఎస్... ఖటేజ మోస్ట్ ప్రెషెస్. ఆఫ్‌కోర్స్ ఇట్ మే బీ ఎ రూబీ!'

ఆ రూబీ కాంతివంతమైన కిరణాల్ని ప్రతిఫలిస్తోంది. 'ఆ కిరణాలు ఆమె దేహంలోకి చొచ్చుకపోయి ఉత్సాహాన్ని కల్గించడం లేదా? ఎరుపు చాలా శక్తిదాయిని. ద రూబీ రే ఈజ గ్రేట్ ఎనర్జైజర్.

వెన్ ఎ బీమ్స్ ఆఫ్ రెడ్ లైట్ ఈజ ప్రొజెక్టెడ్ ఆన్ ది బాడీ..." సృజన్‌కి చప్పున థియరీ గుర్తుకొచ్చింది. 'ఒక ఎర్రని కాంతి పుంజము భౌతిక దేహం మీదకు ప్రసరించినప్పుడు శరీరం కొన్ని ఎరుపు కిరణాల్ని తనలోకి శోషించుకుంటుంది. ఈ రెడ్ రేస్ దేహంలోని సాల్ట్ క్రిస్టల్స్‌ని డీకంపోజ చేసి అయాన్స్‌ని ఉత్పత్తి చేస్తాయి. ఇవి దేహానికి కావలసిన ఎలెక్ట్రో మేగ్నెటిక్ పవర్‌ను సప్లయ్ చేస్తాయి.

ఉదాహరణకి ఈ రెడ్ రే ఫెర్రిక్ సాల్ట్ క్రిస్టల్స్‌ని డీ కంపోజ చేసినప్పుడు ఆ అణువు ఐరన్‌గా, సాల్ట్‌గా విడిపోతుంది. అప్పుడు ఐరన్ రక్తంతో కలిసి హిమోగ్లోబిన్ ఉత్పత్తిని అధికం చేసి తద్వారా రక్తవృద్ధికి తోడ్పడుతుంది. సాల్ట్ దేహం వెలుపలికి చెమట, మూత్రం మొదలైన రూపాల్లో డిస్‌చార్జ అయిపోతుంది. పర్యవసానంగా దేహారోగ్యం ఇనుమడిస్తుంది.

మరి ఆమెలో ఈ రియాక్షన్ జరగటం లేదా? ఆమె వేలికున్న రూబీ వెలువరించే రెడ్ రేస్ ఆమె దేహాన్ని యాక్టివేట్ చెయ్యటం లేదా? ఓ...మై ప్రిన్సెస్! ఏమిటి నీ బాధ? ఎందుకంత నిరుత్సాహం?

సృజన్ నిట్టూర్పుల్ని ఏ మనువ మలయ పవనమైనా ఆమెకు నిశ్శబ్దంగా వినిపించిందేమో! ఆ పాలరాతి బొమ్మలో చైతన్యం కలిగింది. హరివిల్లులవంటి కనురెప్పలు ఎక్కుపెట్టి సృజన్‌పైకో పూల శరం విసిరింది.

సృజన్ తనువంతా వెన్నెల జడలు... మనసంతా మల్లెల జాతరలు...

"ఒక్కసారి...ఒకే ఒక్కసారి ఆమెను పలకరిస్తే...?"


అతని పెదవులు అప్రయత్నంగా కలుసుకున్నాయి. అతని నోటి నుండి ఏదో పిలుపు ఆర్తిగా రాబోతోంది.

అంతే. చటుక్కున మాయమైంది ఆ పాలరాతి బొమ్మ వేకువలో వెన్నెల కరిగినట్టు...తెలి మబ్బు మాటుకి జాబిలి జారినట్టు.

• • • •

ఆమె అటువైపు టెర్రస్ మీద నుంచి సృజన్ చేస్తున్న పనిని తదేకంగా చూస్తోంది.

వైలెట్ కలర్ ఆర్గండీ వాయిల్ క్లాత్‌ని సిజర్స్‌తో రెండు సమానమైన ముక్కలు చేశాడు. ఒక క్లాత్ పీస్‌ని క్రింద పరచి దాని మీద



# వరదగుడి

శంఖవరం సరోజా సింధూరి

వైలెట్ రంగు పూల రెక్కల్ని పోశాడు. దాన్ని రెండో క్లాత్ పీస్‌తో మూసివేసి ఒక లైట్ స్క్రీన్ ఫ్రేమ్‌కి ఆ డబుల్ ఫోల్డ్ క్లాత్‌ని అమర్చాడు. అంటే రెండు క్లాత్‌పీస్‌ల మధ్యగా ఫ్లవర్ పెటల్స్ వచ్చాయన్న మాట. తరువాత ఆ ఇన్‌స్ట్రుమెంట్‌ని సూర్య కిరణాలు దాని మీదకు ప్రొజెక్ట్ అయ్యేలా పెట్టాడు.

ఆమె వింతగా అవన్నీ గమనిస్తూంది. సృజన్ కంటి కొసలలో నుంచి ఆమెను చూశాడు. సాయంత్రపు నీరెండకు ఆమె ముంగురులు తళతళ మెరుస్తున్నాయి.

సృజన్ లైట్ స్క్రీన్ కెదురుగా రిలాక్స్‌గా కూర్చుని కాంతిపుంజం తన మీద పడేటట్టు పొజిషన్ తీసుకున్నాడు. తరువాత కళ్ళు మూసుకుని ధ్యానం చేస్తున్నట్టుగా కూర్చుండిపోయాడు. మెల్లగా శ్వాసిస్తున్నట్టు అతని చాతీ కదలికలు చెబుతున్నాయి.

అంతవరకూ కొంత దూరం నుంచి చూస్తున్న పాలరాతి బొమ్మ మరీ దగ్గరగా వచ్చి పిట్ట గోడ మీదకు వాలి చిత్రంగా చూడసాగింది.

అలా ఇరవై నిముషాలు గడిచాక సృజన్ లేచి తన ఆపరేటస్ తీసుకుని ఆమెను చూడనట్టుగా మెట్ల వైపు అడుగులు వేశాడు.

ఆమె ఉండబట్టలేకపోయింది. "ఇలాగ చూడండీ!" స్వరతంత్రుల్ని మీటింది.

సృజన్ నాగస్వరానికి మైమరచిన నాగులా విస్మయ చూశాడు ఆమెవైపు. ఆమె కొంత తత్తరపాటుతో అన్నది "అబ్బే...ఏం లేదు. చాలాసేపట్నుంచీ చూస్తున్నాను. మీరేం చేస్తున్నారు?"

"ఈ మధ్యనే హౌస్ సర్జన్సీ పూర్తి చేశాను. ప్రస్తుతం ఖాళీగా ఉన్నాను. నాకంతే ప్రైవేట్ ప్రాక్టీస్ పెట్టాలనుంది. కానీ...ఇప్పుడే ఆ స్ట్రగుల్స్ ఎందుకు? ఫ్రీగా ఉండి ఎమ్.ఎస్. చెయ్యమని ఫ్రెండ్స్ సజెషన్." అమాయకంగా పెట్టాడు ముఖం.

ఆమె గమ్మత్తుగా నవ్వింది. "అది కాదండీ. మీరు అరగంట నుంచీ ఏదో ప్రాక్టికల్ చేస్తున్నారు. దాన్ని గురించి నేను అడిగేది."

"ఓ...అదా!" సృజన్ గోడ మీదుగా వంగి చేతిలోని లైట్‌స్క్రీన్‌ని అవతలి టెరస్ మీద ఉన్న ఆమె చేతికిస్తూ అన్నాడు. "దీన్ని కలర్ పోలరైజ్డ్ ఫ్రాగ్రెన్స్ ఫ్యాన్ అంటారండీ. మన దేహానికి కావలసిన రంగుని ఈ ఫ్యాన్స్ ద్వారా తీసుకోవచ్చు." ఆగి ఆమెవంక చూశాడు.

"అర్థం కాలేదు." ఫ్రాంక్‌గా ఉంది ఆమె స్వరం.

"యు సీ. మన దేహంలోని పిట్యూటరీ గ్లాండ్‌ని ఈ వైలెట్ కలర్ కంట్రోల్ చేస్తుంటుంది. ఈ కలర్‌ని ఇలాంటి ఫ్యాన్స్ ద్వారానో లేక కలర్ బ్రీతింగ్ ద్వారానో, మరోవిధంగా..అంటే కలర్ సోలరైజ్డ్ వాటర్ ద్వారానో మనం తీసుకుంటే ఇది ఒక టానిక్ లాగా దేహంలోని ప్రతి నెర్వ్ ఫైబర్‌ని యాక్టివేట్ చేస్తుంది. వైలెట్ కలర్‌కి ఎలెక్ట్రో కెమికల్ పవరుంది. ఈ కలర్ స్పిరిట్యువల్ పవర్‌ని ఇన్‌క్రీజ్ చేస్తుంది. మైండ్‌ని ఉత్తేజపరుస్తుంది." చెప్పడం అయిపోయినట్టుగా సృజన్ ఆమె వంక చూశాడు.

కళ్ళు ఆర్చివ్వల్లా విప్పుకుని అతి శ్రద్ధగా వింటున్న ఆమె "కొత్తగా వింతగా ఉంది. ఇంకా ఇంకా తెలుసుకోవాలనిపిస్తూంది. చెప్పండి... మీకు తెలిసిందంతా" అని ఆసక్తితో అడిగింది

సృజన్‌కి ఆనందంతో మతి పోయేలా అనిపించింది. ఒక్క మాట ఆమెతో మాట్లాడాలని తపస్సు చేస్తున్నాడు ఈ వారం నుంచి. కానీ ఇవాళేమిటి...ఇలా ఇంతసేపు ఆమెతో మాటాడే అదృష్టం కలిగింది!

ఏ స్వర్గ దేవతో దిగి వచ్చి తనను స్పర్శించిన అనుభూతి ... మరే మధుర స్వప్నమో జీవం పోసుకుని మనోహరంగా నవ్విన భ్రాంతి.

"సూర్యకాంతిలో సప్త వర్ణాలున్నాయని మన పురాతన సంస్కృత పండితులు ఎప్పుడో కను




గొన్నారు కదండీ. వాళ్ళు సూర్యుణ్ణి 'సప్తరశ్మి' అని వర్ణించారు. సప్త వర్ణాలూ సూర్య రథానికి పూన్చిన సప్త అశ్వాలుగా వారు భావించారు. ఇప్పుడు మన మోడరన్ సైంటిస్టులు కూడా సూర్యకాంతి ఏడు రంగుల సమ్మిళితమని ప్రూవ్ చేశారు కదా! ఆ ఏడు రంగులు మీకు తెలిసే ఉంటాయి." ఆగి ఆమె వంక చూశాడు.

"అవున్లెండి. వైలెట్, బ్లూ, ఇండిగో, గ్రీన్, ఎల్లో, ఆరంజి, రెడ్." ఆమె ఉత్సాహంగా అంది.

"ప్రకృతి సిద్ధమైన ఈ ఏడు రంగులూ ఏడు దివ్య ఔషధాల్లాంటివి. మనం కనుక ప్రతి రోజూ పూర్తి శరీరాన్ని సన్ లైట్‌లో ఎక్స్‌పోజ్ చేస్తే అనారోగ్యం మన దరికి రాదు. కుక్కల్ని ... ఇంకా కొన్ని జంతువుల్ని మీ రెప్పుడైనా స్టడీ చేశారా? సూర్యోదయపు వేళలో అవి శరీరాన్ని ఎండకు అలా ఆరబెట్టుకుంటూ ఉంటాయి. ఎందు కంటారు? వాటి కేదైనా అనారోగ్యం కలిగినప్పుడు అవి అలా సూర్యకాంతికి దేహాన్ని ఎక్స్‌పోజ్ చేసి అనారోగ్యం నుండి విముక్తి పొందుతుంటాయి. పురాతన యుగాల్లోని మన పూర్వీకులు కూడా ఇదే పద్ధతి ననుసరించే వారట. నవనాగరికులమైన మనం మాత్రం పాయిజనస్ మందులు వాడుతూ అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటాం." అతను చిన్నగా నవ్వాడు.

"మా నాన్నమ్మ సూర్య నమస్కారాలు చేస్తుంటే నేను చాదస్తమంటూ వెక్కిరిస్తూంటాను. ఇప్పు డర్థమవుతోంది అదెంత మంచి అలవాటో!"

ఆమె స్వరం అతని నరనరాల్లోకి పెథిడిన్ ఇంజెక్ట్ చేస్తోంది.

"మన మానసిక ప్రవర్తన, భావ ప్రకటన మొదలైన వాటిని కంట్రోల్ చేస్తూ ఏడు గ్లాండ్యులార్ సెంటర్స్ ఉంటాయి. ఈ ఏడు కేంద్రాలూ ఒక్కొక్కటి ఒక్కో రకమైన వైబ్రేషన్‌ని—అంటే ప్రకంపనను కలిగి ఉండి వాటికి సమాన స్థాయిలో ఫ్రీక్వెన్సీ గల ఏడు రంగుల్నీ ఒక్కో సెంటర్ ఒక్కో రంగు చొప్పున అబ్‌సార్బ్ చేస్తాయి. ఇప్పుడు రెడ్ తీసుకుందాం. ఇది ఏడు కేంద్రాల్లో మొదటిదైన రూట్ చక్రం లేదా కాక్సిజియల్ సెంటర్‌ని కంట్రోల్ చేస్తుంటుంది. ఈ కాక్సిజియల్ సెంటర్ నుండి దేహానికి కావలసిన వైటాలిటీ ఉత్పత్తి అవుతుంటుంది. రెడ్ రేని ఫాదర్ ఆఫ్ వైటాలిటీ అంటారు. ఈ సెంటర్‌ని ఎరుపు కిరణాలతో ప్రభావితం చేసినప్పుడు దేహంలో రక్త వృద్ధి జరిగి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

ఇప్పుడు ఎనిమిక్‌గా ఉన్నవాళ్ళు కలర్ బ్రీతింగ్ ప్రాసెస్ ద్వారా రెడ్ కలర్‌ని శ్వాసిస్తేనో లేక రెడ్ లైట్‌లో దేహాన్ని ఎక్స్‌పోజ్ చేసుకుంటేనో వారిలో వైటాలిటీ పెరిగి దేహానికి కావలసిన ఐరన్ సప్లయ్ అవుతుంది. కలర్ పోలరైజ్డ్ వాటర్‌కూడా తీసుకుంటే ఇంకా మంచిది."

"కలర్ బ్రీతింగ్ ఎలా చేస్తారండీ?" శ్రద్ధగా అడిగింది.

"చెబుతాను. కలర్ బ్రీతింగ్ అంటే ... ప్చ్ ... ఇది చెప్పడం కన్నా చేసి చూపిస్తే ఈజీగా అర్థమవుతుంది. నావైపిలాగ చూడండి." సృజన్ ఓ మూలనున్న చిన్న స్టూలు తెచ్చి వేసుకున్నాడు.

"తూర్పు వైపుకి ఫేస్ చేసి ఇలాగ కూర్చోవాలి." అతనలాగ చెబుతూ స్టూలు మీద కూర్చున్నాడు.

తరవాత కనుబొమల మధ్య నుంచి సూటిగా చూస్తూ పిడికిళ్ళు బిగించి ఊపిరి తీసుకోవడం ఆరంభించాడు. లంగ్స్ గాలితో పూర్తిగా నిండివాక మెల్లగా ... అతిమెల్లగా ఊపిరి వదలటం మొదలెట్టాడు. ఆ సమయంలో అతని పిడికిళ్ళు మెల్లగా విడివడటం గమనించిందామె.

"చూశారా! ఇదీ కలర్ బ్రీతింగ్ అంటే. సన్ లైట్ ఊపిరితిత్తుల్ని ప్రభావితం చేస్తుంది. దేహం చైతన్యవంతమై హుషారుగా అనిపిస్తుంది. బ్రెయిన్ ఎంటైర్ దేహంలోని ప్రతి జీవకణాన్ని తాకి ఉత్తేజపరుస్తుంది. ఈ బ్రీతింగ్ రోజూ సన్ రైజింగ్‌లో, సన్ సెట్టింగ్‌లో ఒక హేబిట్‌గా చేస్తుంటే బాడీ కాన్షస్‌నెస్ డెవలప్ అవుతుంది."

"ఇంకొక్కటి మిగిలి ఉంది. కలర్ పోలరైజ్డ్ వాటర్..." ఆమె నవ్వింది.

"ఒక బాటిల్‌లో నీళ్ళు తీసుకోవాలి. మనం కావాలనుకున్న రంగులో ఒక గాజు పలకను తీసుకుని దానిలోంచి సన్ లైట్ నీళ్ళ బాటిల్ మీదకు ప్రొజెక్ట్ అయ్యేలా అమర్చాలి. ఇలా కొన్ని గంటల పాటు ఉంచితే బాటిల్ లోని నీళ్ళు సోలరైజ్ అవుతాయి. ఆ నీటిని ప్రతి రోజూ ఒకటి రెండు

అవున్సులు చొప్పున పుచ్చుకుంటే అది ఒక హీలింగ్ టానిక్ లాగ పనిచేస్తుంది. ఈ నీటిని 'సన్‌కిస్డ్ వాటర్' అని గమ్మత్తుగా చెప్పుకుంటారు. ఇంకో విషయం. మనలో లోపించిన రంగును బట్టి ఆయా వెజిటబుల్స్ కూడా పుచ్చుకోవాలి. ఇప్పుడు రెడ్ లోపించినప్పుడు ... కేరెట్, బీట్‌రూట్, రాడిష్, బ్లాక్ చెర్రీస్ మొదలైనవి పుచ్చుకోవాలి. గ్రీన్ లోపిస్తే ... గ్రీనిష్‌గా ఉండే కూరలు ... అలాగన్న మాట."

"వెరీ పెక్యూలియర్! అవునండీ నాకు ఆరంజి కలర్ అంటే కాస్త లైకింగ్. అది ఏ సెంటర్‌ని కంట్రోల్ చేస్తుంటుందో!" ఆమె ఆసక్తిగా అడుగుతుంటే అతనికి ఉత్సాహంగా ఉంది.

"ఆరంజి కలర్ సెకండ్ చక్రమైన స్ప్లీనిక్ సెంటర్‌ని కంట్రోల్ చేస్తుంది. ఈ కలర్ దేహానికి వెచ్చదనాన్నిస్తుంది. ఈ కిరణం విద్యుదయస్కాంతం కాదు. ఆరంజి రే అప్లై చేసినప్పుడు మనసు ఛీర్‌ఫుల్‌గా అవుతుంది. మెంటాలిటీ మీద ఈ కలర్ అఫెక్ట్ అవుతుంది. కొత్త కొత్త ఐడియాలను ప్రొడ్యూస్ చేస్తుంది. ఇక ఎల్లో కలర్ సోలర్ ప్లెక్సస్‌ని మేనేజి చేస్తుంది. ఇది డైజెస్టివ్ మరియు నెర్వస్ సిస్టమ్‌ని మేనేజి చేస్తుంది. గ్రీన్ కలర్ కార్డియాక్ చక్రం లేదా హార్ట్‌సిస్టమ్ మీద అఫెక్ట్ అవుతుంది. బ్లూ కలర్ లారింజియల్ చక్రం లేదా త్రోట్ సెంటర్‌ని, ఇండిగో ఫ్రంటల్ చక్రం లేదా పీనియల్ గ్లాండ్‌ని, వైలెట్ కలర్ క్రౌన్ చక్రంని కంట్రోల్ చేస్తుంటాయి. వైలెట్ ఫిట్యూటరీ గ్లాండ్‌తో సంబంధం కలిగి ఉంటుంది."

సృజన్ గుక్క తిప్పుకోకుండా చెప్పేశాడు.

"అసలు ఏ మనిషిలో ఏ రంగు లోపించిందో ఎలాగ తెలుసుకుంటారండీ?"

"జబ్బుల్నిబట్టి తెలుసుకుంటారు. ఒక మనిషికి డిసీజు వచ్చినప్పుడు ఆ డిసీజు ఏ సిస్టమ్‌లో ట్రబుల్ వలన వచ్చిందో తెలుసుకుంటారు. తరవాత ఆ సిస్టమ్‌ని కంట్రోల్ చేసే కలర్‌ని అతనికి అంటే పేషెంట్‌కి అప్లై చేస్తారు. సుప్రసిద్ధ కలర్ థెరపిస్ట్ జ్వాలా ప్రసాద్ గురించి మీరు విన్నారా? ఆయనది బెనారస్. ఈ కలర్ హీలింగ్ ద్వారా ఆయన ఎన్నో జబ్బుల్ని క్యూర్ చేశారు."

"ఈ కలర్ హీలింగ్ ద్వారా నిజంగా జబ్బులు తగ్గుతాయంటారా?"

"అదేం మాట! ఇప్పుడు అమెరికాలో ఎక్కువగా ఈ కలర్ హీలింగ్ ప్రోసెస్‌ని అనుసరిస్తున్నారు. రివాల్వింగ్ చాలెట్స్ అనేవి ఈ ట్రీట్‌మెంట్‌లో కావలసిన ఎక్విప్‌మెంట్. రంగు రంగుల గాజుగదులు రివాల్వింగ్ ఛేంబర్స్ లాగా రవుండ్‌గా తిరుగుతుంటాయి. ఈచాలెట్స్ రిమూవబుల్ వి • గ్లాస్‌తో తయారుచేయబడి ఉంటాయి. ఈ గ్లాసెస్ సన్‌రేస్‌ని చక్కగా కేచ్ చేస్తాయి. ఏ రంగు అవసరమైన పేషెంట్‌ని ఆ రంగు గ్లాసు గదిలో కూర్చోబెట్టి సన్‌లైట్ తోనో లేక ఆర్టిఫిషియల్ కలర్ స్టాండర్డ్ ల్యాంప్‌తోనో ఎక్స్‌పోజు చేస్తారు. అసలు ఈ కలర్ హీలింగ్ ప్రోసెస్ ఈ నాటిది కాదు. పురాతనకాలం నుంచీ గ్రీసు దేశస్థులు ఈ ప్రోసెస్‌ని అనుసరిస్తున్నారట. ఈజిప్ట్‌లోని 'హీలియోపోలిస్' అనే ప్రదేశంలో 'హీలింగ్ టెంపుల్స్' అనేవి ఉండేవట. ఆ టెంపుల్స్ గ్లాసెస్‌తో నిర్మితమైనవి. పేషెంట్స్‌ని ఆ గాజు గుళ్ళలో ఉంచినప్పుడు ఆ అద్దాలు సహజమైన సూర్య కాంతికి ప్రభావితం అయి వారి వ్యాధుల్ని తగ్గించేవట. నిజంగా ఈ కలర్ హీలింగ్ డివైన్ స్పిరిట్ లాంటిది."

సృజన్ మాటలు ఆసక్తిగా వింటున్న ఆమె ఉన్నట్టుండి నిరుత్సాహంగా నిట్టూరుస్తూ అన్నది: "ప్రతి జబ్బూ ఏదో విధంగా నయమవుతుంది. ప్చ్... మనోవ్యాధికి మాత్రం మందు లేదు. అది కనిపెట్టే సైంటిస్ట్స్ ఇక ముందయినా పుడితే బాగుండును!!"


ఆమె అలాగ అంటుంటే సృజన్ హృదయం మెలి తిరిగిపోయింది. ఆమెకు తనంటే ఏ భావముందో సృజన్‌కి తెలీదు. అతనికి తెలిసినదల్లా ఒక్కటే ... ఆమె అతని ప్రాణం ... జీవం ... సర్వస్వం.

"ఏమిటి తన హృదయాధి దేవత కొచ్చినకష్టం?"

"చూడండి ..." ఆగి పోయాడు.

"మనోజ్ఞ!" ఆమె మనోజ్ఞంగా నవ్వుతూ అంది.

"హౌనైస్!" మనసు మెచ్చుకుంది. "మనోజ్ఞ




రక్షణ మరియు స్వస్థత
చేకూరుస్తుంది

పింకూ
గ్రైప్ వాటర్

నియమానుసారంగా పింకూ గ్రైప్ వాటర్ వాడకం పిల్లలను ఆరోగ్యంగా వుంచుతుంది మరియు జీర్ణశక్తి సంబంధమైన వ్యాధుల నుండి రక్షిస్తుంది.

ajanta pharma pvt. ltd.
Worli, Bombay - 400 025.

INNOVATION/AP/TEL/01-A

గారూ! మీ రెండు కళా నిరుత్సాహంగా ఉంటారో నాకు చెప్పకూడదా ... జస్ట్ యూజ్ ఎ ఫ్రెండ్." ఆర్తంగా అన్నాడు.

"ఫ్రెండ్!" చిత్రంగా చూసింది.

సృజన్ మనసు చివుక్కు మంది. 'నిజమే తను పరిచయం మొదలై అర గంట కూడా కాలేదు. అప్పుడే తను ఆమె ఫ్రెండ్ ఎలా అయ్యాడు?' సిగ్గుగా అనుకున్నాడు.

మౌనం నిశ్శబ్దంగా నిట్టూర్చింది. నిశ్శబ్దం చప్పుడు చెయకుండా జారిపోయింది.

"సారీ ..." ఆమె ఎందుకో అతని వంక గుచ్చి చూసింది. సృజన్ చిత్రంగా చూశా డామెను.

"మీ మనసు గాయపరిచాను. క్షమించండి. నా కెప్పుడూ తొందరపా టెక్కువ. మీ రన్నట్టు మీ రెందుకు నా ఫ్రెండ్ కాకూడదు? ఎన్నేళ్ళో కలిసి తిరిగి ఎన్నో వేల కబుర్లు చెప్పుకుంటేనే స్నేహం కాదు. నిజమైన స్నేహం... ఆత్మ స్నేహం...ఎవరితో ఎప్పుడు ఏ క్షణంలో కలుగుతుందో చెప్పలేం. ఆ క్షణం అపూర్వమైనది. అరుదైనది. ఆ క్షణం ఈ క్షణమే అనుకుంటాను. మీరే నా స్నేహితు లనుకుంటాను."

'ఆమె మాట్లాడుతోందా? లేదు ... లేదు.. తన హృదయద్వారాలు తెరుస్తోంది. తన గుండె గుడి ముంగిట ఉన్న ప్రమిదలో స్నేహ తైలం పోస్తోంది. ప్రేమజ్యోతి వెలగక పోతుందా? ఓ. మై స్వీట్ హార్ట్! బర్న్ ది లవ్ ఆఫ్ లాంప్ విత్ ది ఆయిల్ ఆఫ్ ఫ్రెండ్‌షిప్." సృజన్ ఎద నిండిన సంతోషపు పొంగులో ఆమె వంక ఆరాధనగా చూశాడు.

ఆమె మధురంగా నవ్వింది. మల్లె నవ్వితే మకరందం కురుస్తుంది. ఆమె నవ్వులో మాత్రం వెలితి కురిసింది.

"స్నేహితుణ్ణని ఒప్పుకున్నారు. మరి మీ రెండు కలాగ ఉన్నాం ఈ స్నేహితుడు వినకూడదా?" సృజన్‌లో చొరవ పెలెక్కువ.

"ష్యూర్. కానీ ఏమిటి లాభం?"

"స్నేహాన్ని లాభనష్టాలతో బేరీజు వేసి దాని ఔన్నత్యాన్ని చిన్నబుచ్చకండి."

ఆమె ఒక్క క్షణం సృజన్ కళ్ళలోకి చూసింది లోతుగా. తరవాత ఒక నిర్ణయానికి వచ్చిన దానిలా చూస్తూ అన్నది "చెప్పలేని, చెప్పకూడని విషయమే చెబుతున్నాను. మరి మీ కళ్ళలోని ఏ ఆర్తి నన్ను కట్టి పడవేసిందో! మీ లోని ఏ సుగుణం సస్నేహంగా నా వెన్ను తట్టిందో! నేను...నేను...ఒకర్ని మనసారా ప్రేమించాను. కానీ నా ప్రేమ నాకే పరిమితం. నా ప్రేమ అతన్ని కదిలించదు. నా అనురాగం నాలోనే అణగారి పోతూంది. ఆ డిప్రెషన్‌కి నేను తట్టుకో లేక పోతున్నాను. మనసు శిలా సదృశమై పోతూంది." చప్పున రాలాయి రెండు వెచ్చటి కన్నీటిబొట్లు.

ఎలెక్ట్రిక్ షెప్పింగ్‌ని తాకినట్టు ఉలిక్కిపడ్డాడు సృజన్.

"ఎవరతను?"

మనోజ్ఞ కనురెప్పలు పూల రెక్కల్లా విప్పి సృజన్ వైపు చూసింది. ఆమె చూపులు ఒక్క క్షణం నిశ్చలంగా అతని మీద నిలిచిపోయాయి.

సృజన్ గుండె ఎందుకో జల్లుమంది.

"ఎవరంటే ఏం చెప్పను! హి ఈజ్ మై లైఫ్. మై లవ్...ఎవ్విరిథింగ్. ఎప్పుడూ నా కనుసన్నల్లోనే మెదులుతుంటాడు. నా ఎదురుగానే ఉంటాడు. ప్చ్. ఏం లాభం? అతనికి నా మనసర్థం కాదు. నిట్టూరుస్తూ అన్నది.

సృజన్ గుండె ఒక్కక్షణం లయ తప్పినట్టయింది. "ఎప్పుడూ నా ఎదురుగానే ఉంటాడు" ఆమె స్వరం మధుర గానమై అతని ఎద పునాదుల్ని తాకుతూంది. ఆమె వేడి నిట్టూర్పు వెన్నెల కిరణమై నిలువెల్లా అతన్ని స్పృశిస్తోంది.

కాసేపేదో ఆలోచిస్తూ ఉండిపోయి చివరి కన్నాడు "ఇలాంటి డిప్రెషన్స్‌ని, టెన్షన్స్‌ని రిలాక్స్ చేసేది గ్రీన్ కలర్. ఇటీజ ఎ లవ్ రే. అణగారిన ప్రేమలూ, నిక్షిప్తమైన అనురాగాలూ గుండెలో ఒక విధమైన ఉద్రిక్తతను కలిగిస్తాయి. తద్వారా బ్లడ్‌ప్రెషర్ పెరుగుతుంది. ఇలాంటి స్థితిలో మంచి లక్ష్యంచేది గ్రీన్. కలర్ పొలరైజడ్ ప్రోగ్రెస్ ఫాస్ ద్వారా హృదయ తాపాన్ని చల్లార్చుకో వచ్చు. ఈ గ్రీన్ కలర్ భగ్న ప్రేమికుల హృదయాల పాలిట ఒక దివ్యఔషధం. ఇట్ ఈజ్ యాంటిసెప్ట్ పరిది


# రు.40,000 విలువచేసే బహుమతులు గెలవండి

## NATIONAL FAN Quiz Contest.

1వ బహుమతి టి.వి. లేదా రూ 2,500 - నగదు.

2వ బహుమతి లేడీస్ రిస్టర్ లేదా రూ. 1000/- నగదు.

*3rd Prize 100* Mixer Grinder on reduced rate 280/- or National Fan Or 2 Band Transistor 180/-

Available at all leading Stores

This is a Sales promotion Plan. Its aim is to popularies our National Fan through out India.



Super Deluxe Table Fan

Super Deluxe Pedestal Fan

పాందేట్లు చేయవసే దీని ధ్యేయం.

ఈ క్రింది మూడు లైనులలో మేము వదకొండునుంచి 19 వరకు అంకెలను, ఎటునుంచి కూడినా మొత్తం వలభైఅయిదు వచ్చే విధంగా ఉపయోగించాము.

| | | |
|---|---|---|
| పన్నెండు | పదిహేడు | పదహారు |
| పంధొమ్మిది | పదిహేను | పదకొండు |
| పద్నాలుగు | పదమూడు | పద్దెనిమిది |

మీరు చేయవలసినది :-

అదే విధంగా మీరు పన్నెండు నుంచి ఇరవై వరకు అంకెలను మూడు లైనులలో ఎటు వైపు నుంచి కూడినా యాభై నలభై ఎనిమిది వచ్చే విధంగా ఉపయోగించవచ్చును ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి

నిబంధనలు. షరతులు · ఒక కుటుంబం నుంచి కేవలం ఒక ఎంట్రీ మాత్రమే అనుమతిస్తాము తెల్ల కాగితం మీద లేదా పోస్టు కార్డు మీద కూడా వ్రాసి ఎంట్రీ పంపించవచ్చును సరైన సొల్యూషన్‌కు బహుమతి యివ్వడు పలితాలు నిర్ణయమైన వెంటనే పత్రికలకు తెలియజేస్తాము మా నిర్ణయం తుది నిర్ణయం మా ఎంట్రీని 15 రోజుల్లోగా పంపించండి మా చిరునామా ఇంగ్లీషులో లేదా హిందీలో మాత్రమే వ్రాయండి

Subjected to over 120 quality tests.

Blades perfectly designed for maximum breeze.

The most-preferred double ball bearing far

**NATIONAL TRADING COMPANY**

**8996, Shidipura Karol Bagh New Delhi - 5.**

ఐర్ప్ హార్ట్."

మనోజ చిరునవ్వుతో చూసింది సృజన్‌ని.

"ఆ ట్రీట్‌మెంటేదో నాకు మీరు చేస్తే బాగుండును."

"ష్యూర్. ష్యూర్." సృజన్ రెప్పల కింద కలలు రెక్కలు విప్పాయి.

● ● ●

"వచ్చేస్తున్నా. రావచ్చునా. రాకూడదా?" మాటల తోపాటే లోనికి వచ్చేసింది మనోజ.

ఎవరూ లేరు కదా అని బాత్‌టూబ్ తలుపులు వేసుకోకుండానే స్నానం చేసేస్తున్నాడు సృజన్. షవర్ అతని తల మీద పూల తలంబ్రాల్లా కురుస్తోంది. మనోజ గొంతు వినగానే హమ్ చేస్తున్న పాట ఆపి చటుక్కున కళ్ళు తెరిచాడు. ఒక్క క్షణం సిగ్గుతో తడబడిపోయాడు. ఒంటి మీద ఏం లేదు మరి—అండర్ వేర్ తప్ప.

మనోజ చిత్తరువులా నిలబడి అలాగే చూస్తోంది ఆమె కనురెప్పలు కదలిక మరచి నిలిచిపోయాయి.

"ప్లీజ్. జస్టె మినిట్." అతను టక్కున తలుపు మూశాడు.

అప్పటి కర్థమైంది మనోజ కు అతను స్నానం చేస్తున్నాడని. తను సభ్యత మరిచి అతన్నే చూస్తోం దని. ఒక్కసారిగా ఆమె బుగ్గల్లోకి ఎరుపు పొంగింది. ఏం తోచక టేబుల్ మీదున్న మనీ ప్లాంట్ ఆకుల్ని పరిశీలిస్తూ కూర్చుంది.

అయిదు నిమిషాల్లో డ్రెస్ అయి వచ్చేశాడు సృజన్. నైట్ బ్లాజావిరింగ్ జాస్మిన్ వాసనలు గుప్పుమన్నాయి. లేత గులాబీ రంగు సిల్కు లాల్చీలో మహా చార్మింగ్‌గా ఉన్నా డతను.

"స్నానం చేస్తుంటే అలాగ చూస్తారు తప్పు కదూ!" కొంటెగా అన్నాడు.

"నేను చూసింది మిమ్మల్ని కాదండీ బాబూ. మీ షవర్‌ని."

సృజన్‌కి ఒక్కసారిగా నీరసం ముంచు కొచ్చింది. ప్చ్. అన్నీ కాదన్నమాట మవునంగా నిట్టూర్చాడు.

"భలే గమ్మత్తుగా ఉందండీ మీ షవర్. వెరీ నైస్. ఈ మోడల్ నే నెక్కడా చూడలేదు" ఆమె కళ్ళలో ప్రశంస.

"అది మామూలు షవర్ కాదండీ. హైడ్రో క్రోమోషవర్. రండి చూద్దురు" అతను బాత్‌టూబ్‌లోకి దారి తీయగా అతని వెంట నడిచింది.

ఒకగ్లాస్ కేస్‌లో బంధించిన ఏడు బల్బులు వాటర్ షవర్ పైన ఉన్న గ్లాస్ కేబినెట్ మీద అమర్చి ఉన్నాయి. ఒక చక్రంలో మధ్య ఇరుసు నుంచి ఇరువ కమ్ములు ఎలా అమరుస్తారో అలాగ ఉంది ఆ బల్బు అరేంజిమెంట్.

"ఈ ఏడుబల్బులకు సంబంధించి ఏడు స్విచ్ లున్నాయి. మన కే కలర్ బల్బు వెలగాలనుంటే ఆ బల్బుకు సంబంధించిన స్విచ్ నొక్కాలి." సృజన్ చెబుతూనే ఒక స్విచ్ నొక్కాడు.

చమక్ మంటూ వెలిగింది గ్రీన్ బల్బ్. వెంటనే ఆ బల్బులు అమర్చిన వీల్ గిర్రున తిరగటం ఆరంభించింది. సృజన్ షవర్ వదిలాడు. నీటిధారలతో కలిసి పోయిన ఆకుపచ్చని లైట్ కాంతి వెలుగు కిరణాల్ని విరజిమ్ముతూ వసంత ఋతువే కరిగి కురుస్తున్న అనుభూతిని కలిగిస్తోంది.

"మార్వెలస్. వండ్రఫుల్" చిన్న పిల్లలా సంబరం అంది.

"అవునూ. అన్ని స్విచ్‌లు ఒక్కసారే ఆన్ చేస్తే మనుకోండి. అప్పు డేమవు తుంది?" స్విచ్‌లు నొక్కుతూ అడిగింది.

"ఏమవుతుంది? మీరు చిన్నప్పుడు న్యూటన్ వర్ణచక్రం గురించి చదువుకోలేదూ!"

"అవునవును. అన్ని రంగులు గిర్రున ఒక్కసారిగా తిరిగితే అవి ఒక దానిలో ఒకటి లంలర్లీనమై కేవలం తెల్లని కాంతి వెలువడుతుంది."

"యస్. దటీజ్ వైట్‌లైట్ ఆర్ క్రిస్ట్ లైట్" సృజన్ చెప్పాడు.

"బాబోయ్. మీ ఇల్లొక రంగుల లోకం. అవునూ. ఈ రంగుల ప్రపంచంలోని మెంబ ర్లెందరు? నాకు పరిచయం చెయ్యరూ?"

"నేను ఒంటరిని. డాడీ నేను పుట్టక ముందే పోయారు. ఈ మధ్య రీసెంట్‌గా అమ్మ అపెండిసైటిస్‌తో పోయారు. నా కెవరూ లేరు డబ్బు తప్ప." బాధ సుళ్ళు తిరిగింది అతని స్వరంలో.


"ఐయామ్ సారీ!" ఆమె నొచ్చుకుంది.

'వట్టి సారీయేనా? నీకు నే నున్నాను' అని ఒక్క మాట అనకూడదూ?' అతని మనసు మవునంగా నిట్టూర్చింది.

"మీరుకూడా షవర్‌కి ఈ అరేంజిమెంట్ చేయించుకోవచ్చు. ఈ మెడికల్ షవర్ వల్ల శరీరారోగ్యం ఇనుమడిస్తుంది. కలర్ బేతింగ్ చేస్తున్నప్పుడు దేహంలోని అన్ని ఆర్గాన్స్ ఉత్తేజం చెందుతాయి."

"నా శరీర ఆరోగ్యానికేం ఢోకా లేదు. ఉన్న అనారోగ్యమంతా మనసుకే" మళ్ళీ మనోజ మూడ్ చెడిపోయింది. ఆమె స్వరం ఎందుకో కంపించింది.

"మనోజా ! ఇలాగ రండి" అతను దారి తీశాడు.




వసంతమంతా అక్కడే కుప్ప కురిసి ఉన్నట్టుంది ఆ పూదోటను చూస్తుంటే. పట్టు పచ్చదంలా మిలమిల మెరుస్తోంది లాన్. విరగబూసిన గులాబులు మనసును హరిస్తున్న రాధా మనోహరాలు. హృదయానికి సూటిగా ఎక్కు పెట్టిన మన్మథ బాణాలు.

"ప్లీజ్ బి సీటెడ్" గార్డెన్ చెయిర్ చూపిస్తూ అన్నాడు. ఆమె మవునంగా కూర్చుంది.

"ఈ తోటలోని పచ్చదనాన్ని చూస్తుంటే మీ కేమనిపిస్తోంది?" అడిగాడు సృజన్.

మనోజ కంఫర్టబుల్‌గా కూర్చుని ఆ మినీ గార్డెన్ అందాల్ని తదేకంగా చూస్తూ అన్నది "మనసు కేదో హాయిగా ఉంది."

"చూడండి మనోజ్ఞా! మన సైంటిస్టులు, కెమిస్టులు ప్రకృతి లోని పచ్చదనానికి కారణం క్లోరోఫిల్ అని ఏ నాడో నిర్ధారించారు. ఇప్పుడు మీరు హృదయపూర్వకంగా ఈ ప్రకృతి లోని పచ్చదనాన్ని ఆస్వాదిస్తూ అందులో మీరు లయమవుతున్న అనుభూతి పొందండి. మీ కనుదృష్టి ఈ తోట సరిహద్దుల్ని దాటి భూమి నాలుగు చెరగుల్లో పరుచుకున్న అనంత ప్రకృతిలోకి దూసుకు పోవాలి. ప్రకృతి అణువణువులోని వసంతాన్ని మీ కనుదోయితో కౌగిలించండి. మీ హృదయంలో బందీకృతం చేయండి. అప్పుడు ఈ ఆకుపచ్చని కిరణాలు మీ హృదయపు అట్టడుగు పొరల్లోకి దూసుకుపోతాయి. మీ హృదయం ప్రకృతిలోని క్లోరోఫిల్‌ని తన లోకి శోషించుకుంటుంది. ఈ గ్రీన్ కలర్ హార్ట్ మీద ఆఫెక్ట్ అవుతుంది. హృదయాన్ని తేలిక పరుస్తుంది."

సృజన్ చెబుతున్న మాటలు మనోజ్ఞ చెవి కెక్కడం లేదు. ఆమె చూపులు ప్రకృతిలోని పసిమి ఛాయలోకి మెరుపుల్లా దూసుకుపోతున్నాయి.

● ● ● ●

"ఎలా ఉంది ప్రోగ్రెస్?" మనోజ్ఞను నవ్వుతూ విష్ చేశాడు.

"షరా మామూలే." నవ్వింది. ఆ నవ్వులో కొండంత వెలితి.

"అంటే.." అర్థం కానట్లు చూశాడు భృకుటి ముడిచి.

"ఏముంది. మీరు చెప్పే కలర్ ట్రీటింగులూ, మెడికల్ షవర్‌లూ నా ఎదలోని గాయాన్ని మాన్పుతాయా? కలిగితే కాస్త స్వాంతన కలుగుతుందేమో! కళ్ళ ముందు ఎల్ల వేళలా కన్పిస్తున్నా మనసు తెలుసు కోలేని మనిషు లున్నంతకాలం ఏ ట్రీట్‌మెంట్ అయినా నిష్ప్రయోజనమే!" ఆమె కళ్ళలో పల్చని నీళ్ళు.

సృజన్ గుండెలో కోయిల కుహూ జితాలు.. అతని అధరాలపై మధువుల మంద హాసాలు. తనకు తెలుసు...మనోజ్ఞ నిష్టురాలు ఎవరికోసమో ఎందుకోసమో! కానీ తను మాత్రం బయటపడ కూడదు. సృజన్...నిన్ను నేను ప్రేమిస్తున్నాను అంటూ మనోజ్ఞ మెల్లగా తన చెవిలో నోరుంచి గుస గుస లాడాలి. అప్పుడు ఆమె కళ్ళలో తొంగిచూసే సిగ్గుల మొగ్గలు తన అధరాలపైన అపరంజి విరులై విరగబూయాలి. ఓహ్! అది ఎంతటి మధురమైన అనుభవం! మరెంతటి మహత్తరమైన అను

భూతి! అతని మనస్సు నిండా మధుర మధుర మాధుర్యాల హేలలు.

"అసలు భగవంతుడు మనుషుల్ని ఎందుకు సృష్టించాడు? సృష్టించిన వాడు మనిషి మనసులో ఈ రాగద్వేషా లెందుకు పెట్టాలి? చస్తే క్షణాలో బూడిద మిగులుతుంది. ఒక్క గాలి విసురుకే అది అనంతంలో కలిసిపోతుంది. ఈ లోగా ఎన్ని బంధాలు ఎన్ని ఆరాటాలు! సృజన్‌గారూ! ఏమిటేమిటో అంటున్నాను. ఏమనుకోకండి. ప్లీజ్ ట్రై టు అండర్‌స్టాండ్ మి 'యూజ్ ఎ డాక్టర్!'' మనోజ్ఞ మృదువుగా అంది.

సృజన్ మౌనంగా గది సీలింగ్ కేసి చూస్తున్నాడు. అవిజీగా కదులుతున్న మనోజ్ఞ చూపులు చటుక్కున ఒక చోట నిలిచిపోయాయి.

"వాట్ఈజ్ ఇట్!'' మనోజ్ఞ చోద్యంగా అడిగింది.

"దటీజ్ కాల్డ్ కిల్‌నార్ స్క్రీన్'' అతను లేచి దాని దగ్గరకు నడిచాడు.

"కిల్‌నార్ స్క్రీన్'?'' మనోజ్ఞ రిపీట్ చేస్తూ అతని వెనుకే నడిచింది.

అది మూడు వైపులా గాజు గోడలున్న గ్లాస్ కేబినెట్. నాలుగో వైపున మస్లిన్ క్లాత్ దిగవేసిన స్క్రీన్స్ మూడు అడుగుల పొడవులో ఉన్నాయి.

"ఏం చేస్తారండీ దీనితో?'' ఆసక్తిగా అడిగింది.

"యు సీ... మన దేహంలో ఏడు శరీరాలున్నాయి. అంటే మనది సెవెన్ ఫోల్డ్ బాడీ అన్నమాట. పైకి కనిపించే ఈ స్పర్శా (సెన్సేషనల్) దేహాన్ని ఇథరిక్ బాడీ అంటారు. దాని తరువాతది ఆస్ట్రల్ బాడీ లేదా కోర్కెల దేహం. ఇంకా లోతుకు పోతే లోయర్ మెంటల్ బాడీ లేదా కాంక్రీట్ మైండ్ ఉంటుంది. నెక్స్ట్ హయ్యర్ మెంటల్ బాడీ. ఆఫ్టర్ దట్ వరుసగా స్పిరిచ్యువల్ (ఆత్మ సంబంధమైన) ఇన్‌ట్యూషనల్ (అంతర జ్ఞాన సంబంధమైన) క్యాజువల్ (హేతు) శరీరాలు ఉంటాయని సైంటిస్టుల అభిప్రాయం.''

"ఓ సృజన్! ఎలా తెలుసు మీకిదంతా?''

"నేను కలర్ హీలింగ్ గురించి స్టడీ చేస్తున్నానులెండి. ఈ కిల్‌నార్ స్క్రీన్ నుపయోగించి ఏం చేస్తారో తెలుసా? మనిషిలోని హెల్త్ ఆరా ని చూస్తారు. చూడండి...ఇది కిల్‌నార్ స్క్రీన్‌కి మోడల్. ఒక్కొక్క గాజు గోడ రెండు గాజు ముక్కలతో అటాచ్ చేయబడి ఉంటుంది. అంటే డబుల్ ఫోల్డ్ గ్లాస్ అన్నమాట. ఈ రెండు గాజు ముక్కల మధ్యగల ఖాళీలో డయోసిన్ లేదా ఇండిగో వైలెట్ లిక్విడ్ పోయాలి. ఇలాంటి డబుల్ ఫోల్డ్ గ్లాస్ వాల్స్ మూడు ప్రక్కలా అమర్చాలి. ఈ కేబినెట్ ఫ్రంట్ ఎడ్జ్ ఐదడుగులు, బాక్ ఎడ్జ్ నాలుగడుగులు, డెప్త్ ఆరు అడుగులు ఉండాలి. తరువాత నిటువాలుగా ఈ గ్లాస్ వాల్స్ అమర్చి ఓపెన్‌గా ఉన్న ముందు భాగంలో అన్ బ్లీచ్‌డ్ మస్లిన్ క్లాత్ స్క్రీన్స్ ఉంచాలి. ఇదీ దీని నిర్మాణం. ఇక ఒక మనిషిలోని హెల్త్ ఆరా ని చూడాలనుకున్నప్పుడు అతన్ని కేబినెట్‌లోకి పంపి రూమ్ అంతా డార్క్ పుట్ చేయాలి. అతన్ని నల్లని శిల్క్ రోబ్‌తో కప్పివేసి అతని వంక ఏకాగ్ర దృష్టితో చూస్తుండాలి. అలా మన చూపులు చాలా సేపు చొచ్చుకుపోయినపుడు ఆ మనిషిలో ఒక ఏడు రంగుల వలయం మెరుస్తూ తిరుగులాడటం గమనిస్తాం. ఆ వలయాన్నే హెల్త్ ఆరా అంటారు. ఆ హెల్త్ ఆరాలోని ఏడు రంగులూ దేహంలోని సెవెన్ ఫోల్డ్స్‌ని ఇండికేట్ చేస్తుంటాయి. ఆ వలయంలో ఏ రంగు లోపిస్తే ఆ రంగును ఆ మనిషికి ఇవ్వాలి. అప్పుడతని దేహం ఆరోగ్యవంతమవుతుంది.''

"అలాగ మీరు చెయ్యగలరా!'' ఆసక్తితో చూసింది.

సృజన్ చిరునవ్వు నవ్వి అన్నాడు "లేదండీ. దానికి చాలా సాధన కావాలి. అది ఒక తపస్సు లాంటిది. అందరికీ అది అలవడే యోగం కాదు. అడ్వాన్స్‌డ్ సీర్స్. అంటే మహా యోగ లనదగ్గవాళ్ళు ఈ హెల్త్ ఆరా ద్వారా దేహంలోని డిసీజ్ జర్మ్‌ని కనిపెట్టగలరట. ఐవాన్ బి. విట్మాన్ అనే ఆయన ఈ డయోగ్నసిస్ ననుసరించి కొన్ని వేల మైళ్ళ దూరంలో గుప్పెటలో బంధించిన పుష్పపు రంగును, వాసనను ఇక్కడ ఉండే చెప్పగలడట. ఇది ఒక రకమైన వైబ్రేషనల్ లింక్. నే నిప్పుడిప్పుడే ప్రాక్టీస్ చేస్తున్నాను. పట్టి ఉబలాటమే. అది నా లాంటి వాళ్ళకు సాధ్యం కాదు.''




కృష్ణా, గిరిధర గోపాలా! రాగమాలిక ప్రియా!
నా రాగమాలిక చీరెలను దోచుకుంటున్న దుశ్శాసనుని
రాగమాలిక చీరెలతోనే అంతమొందించు.

రాగమాలిగ పట్టు చీరెలు,
మగన్ ఆర్కేడ్, పనగల్ పార్కు వద్ద,
నాగేశ్వరరావు రోడ్, టి. నగర్,
మద్రాసు—600017.
(ఆదివారం షాప్ తెరిచే ఉంటుంది)

4—5—83

"అలాగ ఎందు కనుకోవాలి? ప్రాక్టీస్ మేక్స్ పర్ఫెక్ట్..యు. నో?" నవ్వివమళ్ళీ అంది "అన్నట్టు మీరు హెల్త్ అలా ప్రాక్టీస్ చేసేప్పుడు పేషెంటు ఎవరండీ?"

"మా రామ్ అంటే పనిశ్శ్రాడు నాకు అసిస్ట్ చేస్తాడు. చాలా మంచివాడు.క

"కరెక్ట్. రామూ ఈజ్ గుడ్ బాయ్." మనోజ్ఞ నవ్వుతూ అని "చూడండి! ఒక్కసారి నేనా కాబినెట్ లోకి వెళ్ళచ్చా?" అంది.

"మీ క్కూడా పర్మిషన్ కావాలా?" నవ్వాడు.

"మీకక్కూడా అంటే?" పొగదీస్తూ అని కాబినెట్‌లోకి వెళ్ళింది.

"అరె! ఇక్కడ నా కోసమేనా స్టూల్‌కూడ ఉంచారు." కుషన్ స్టూల్ మీద కూర్చుని నవ్వుతూ సృజన్ వంక చూసింది.

సృజన్ అద్దాల మధ్య కూర్చున్న మనోజ్ఞనే తదేకంగా చూస్తున్నాడు. "సృష్టిలోని సౌందర్య మంతా అక్కడ రాశి పడలేదు కదా!" అప్రయత్నంగా లైట్ వేశాడు.

ఫ్లోరోసెంట్ బల్బు నిశ్శబ్దంగా వెలిగింది. ఆ లైట్ కాంతికి కేబినెట్ అద్దాలు ఎక్స్‌పోజ్ అయి గదంతా వెన్నెల వెండి పూలలు పూస్తున్నాయి.

ఆ గాజు గోడలమధ్య కూర్చున్న మనోజ్ఞ అపరంజిలా మెరిసిపోతూంది.

ఆమె ఎవరు? మనోజ్ఞా లేక మెరుపులప్రోవా? మబ్బు తెరల మాటు నుండి ఏ వెన్నెల కిరణమో జారి ఈ గాజు గదిలో పడలేదు కదా!

"ఇదేమిటి? రూమ్ డర్క్‌వుట్ చెయ్యాలని చెప్పి ఇప్పుడేమో లైట్ వేసి ఇంకా ప్రకాశవంతం చేస్తున్నారు. ప్రామిస్ మరిచిపోతున్నారు మీరు." ఆమె నవ్వుతూ ఇవతలికి వస్తూంది.

"మనోజ్ఞా! నీ ప్రేమ పొంద గలిగిన నే నెంత అదృష్టవంతుణ్ణి! నా పిచ్చి గాని నువ్వేలా చెప్ప గలవు? 'సృజన్ నిన్ను ప్రేమిస్తున్నా' నని స్త్రీ ఎంత పులోగమించినా సిగ్గును మాత్రం అధిగ మించలేదు ఎప్పటికీ.


ఓ మై హార్ట్! నేనే చెప్పేస్తాను. 'మనూ! నువ్వు నా ప్రాణ'మని. అప్పుడు నీ కళ్ళలో ఏడు రంగుల హెల్త్ ఆరా కాదు. కోటి రంగుల కాంతి వలయాలు కదిలి పోతాయి. జ్వలించే ఆ కాంతి వలయంలో నే నొక వెలుతురు బిందువునై కరిగి పోతాను. నా ఇన్నాళ్ళ యోగసాధన అప్పటికి కాని ఫలించదు."

సృజన్ ఒక లాంటి వివశత్వంతో చటుక్కున మనోజ్ఞను హృదయానికి హత్తుకున్నాడు. తను కంతో ఆమె కనురెప్పల్ని పెదవులతో గాఢంగా వత్తాడు.

"మనూ! మై లవ్. మై హెవెన్." ఆర్తిగా ఆమెను గుండెలోకి పొదువుకుంటున్నాడు.

"ఐ లవ్ యూ మనోజ్ఞా ఐ లవ్‌యూ!" మగతగా ఉందతని స్వరం.

ఉన్నట్టుండి చెళ్ళు మన్న శబ్దం. ఉలిక్కిపడి వదిలేశా డమెను. అతని కళ్ళ ముందు టెక్నికలర్




నక్షత్రాలు జలజల రాలుతున్నాయి.

"యూ చీట్. ఇడియట్. స్నేహం ముసుగు కప్పుకుని నన్ను వంచిస్తున్నావా? చెలిమి హద్దుల్ని చెరిపి నన్ను అవమానం చేస్తున్నావా? నీకుడా! ఇంతటి వాడివని తెలిస్తే నీ పడగ నీడకు వచ్చేదాన్ని కాదు. స్నేహం దైవానికి ప్రతిరూపం. దానికి ఆడా మగా, పేదా గొప్ప తేడ లెంచే వాళ్ళంటే నా కసహ్యం. స్నేహాన్ని నేను ఇండివిడ్యువల్‌గా చూస్తాను. అందుకే. అందుకే ఎతో చనువుగా మసిలాను." మనోజ్ఞ కళ్ళనుంచి మంటలు జ్వలిస్తున్నాయి.

సృజన్ నిరుత్తరుడయ్యాడు. అతని మనసు పాషాణమై పోయింది.

"ఫ్రెండ్ వని నమ్మి నా బాధలు చెప్పాను. నా మనస్సు విప్పి నీ ముందు పరిచాను." మనోజ్ఞ వెక్కి పడుతూంది.

సృజన్‌లో చలనం వచ్చింది. "మనోజ్ఞా ఏమిటిది? మీరు. మీరు. నన్ను ప్రేమించటం అబద్ధమా?" దుఃఖోద్వేగంతో పెదివి కొలుక్కున్నాడు.

"నిన్ను ప్రేమించట మేమిటి? నే నెప్పుడైనా అలాగన్నానా?" అసహ్యంగా చూసింది.

"నా ఎదురుగానే ఉంటాడు. నా మనసర్థం చేసుకోడు" గొణిగినట్టుగా తనలో తను అనుకున్నాడు.

మనోజ్ఞ ఒక్క పెట్టున నవ్వేసింది. ఆమె కళ్ళనుంచి జలజలలా రాలుతున్నాయి కన్నీళ్ళు.

"మిస్ మనోజ్ఞా!" కంగారుగా చూశాడామెను.

"నో మిస్. ఐయామ్ మిసెస్ మనోజ్ఞానూథర్.

కొరడాతో చళ్ళున చరిచినట్లు ఉలిక్కి పడ్డాడు సృజన్.

"అప్పుడే మిసెస్ ఎవలేరు లెండి. త్వరలో అవు తాను. నూథర్ నా బావ. అతను నా ఉడ్‌బీ హజ్‌బెండ్ మేరేజ్‌కూడా సెటిల్ అయింది. కానీ ఎందు వల్లనో అతను పెళ్ళికి సుముఖత చూపించడం లేదు. ఇప్పటికీ రెండు సార్లు వెడ్డింగ్ డేట్ ఫిక్స్ కావటం కాన్సిల్ కావటం జరిగిపోయింది. అతని మనసులో ఏముందో మరి! అతను కావాలనే ఏ కాజ లేకుండా మేరేజ్ కాన్సిల్ చేస్తున్నాడు. అతనంటే నాకు ప్రాణం. కానీ. కానీ. అతనికి నే నంటే—నే నంటే—" మనోజ్ఞ గొంతు పట్టి నట్టుగా ఆగి మళ్ళీ అంది. "అతని గురించి ఆలో చిస్తూ నేను ఏదేదో అని ఉంటాను. మీరు అపార్థం చేసుకున్నారు. ఎక్స్‌ట్రీమ్లీ ఐయామ్ సారీ. ఇంత కుంటే నే నేం చెయ్యలేను."

వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోతున్న మనోజ్ఞనే మనిషిలా చూస్తుండి పోయాడు సృజన్.

మనోజ్ఞ మరి రాదని అతనికి తెలుసు.

"గుడ్‌బై మనోజ్ఞా! ఎర్త్ ఈజ్ రవుండ్. ఉయ్ విల్ మీట్ ఎగైన్. మీట్ ఎగైన్."

అతని కంటి కొనల్నుంచి చప్పున రాలిందో నీటి బొట్టు.

"అప్పుడే రాలుతున్న స్వచ్ఛమైన కన్నీటి బిందువులో నుంచి ఒక వేడి నిట్టూర్పు బాధాకిరణమై బలంగా దూసుకు పోతే—అప్పుడు వినబడుతుంది ఒక్క పెట్టున పెళ్ళున శబ్దం చేస్తూ సప్తరంగుల సువర్ణ స్వప్నం. హృదయ ధనస్సు." సృజన్ చెవిలో ఏదో అజ్ఞాత శక్తి సంకేత ధియరీ చెబుతూంది.

*